## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలం మధుముదిరాజ్ నామినేషన్



మధుముదిరాజ్ నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేస్తున్న నీలం కవిత

**పటాన్‌చెరు, నవంబర్ 7,ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలం మధుముదిరాజ్ తొలి నామినేషన్ వేశారు. నీలం మధు తరుపున ఆయన సతీమణి నీలం కవిత ముదిరాజ్ నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకున్న నీలం మధు ముదిరాజ్ రుద్రారం,గణేష్ గడ్డలోని సిద్ది గణ పతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితుల మూహుర్తం ప్రకారం మంగళవారం మంచి రోజు కావడంతో ఆలయ ప్రాంగణంలోనే నామినేషన్ పత్రాలపై సంతకం చేసి తన సతీమణి నీలం కవిత ముదిరాజ్ ద్వారా నామినేషన్ దాఖలు చేయించారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## బిజెపి నాలుగో జాబితాలో సిద్దిపేట నుంచి శ్రీకాంత్‌రెడ్డి, హుస్నాబాద్ నుంచి బొమ్మ శ్రీరాం చక్రవర్తిల పేర్ల ఖరారు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో భాగంగా బిజెపి అధిష్టానం నాల్గో జాబితాను విడుదల చేయడంతో గత కొద్ది రోజులుగా ఎదురు చూస్తున్న జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్ అభ్యర్థులకు ఎట్టకేలకు చోటు దక్కింది. సిద్దిపేట నుంచి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి పేరు ప్రకటించగా, హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి బొమ్మ శ్రీరాం చక్రవర్తి పేరును ఖారారు చేశారు. దీంతో సిద్దిపేట నుంచి శ్రీకాంత్‌రెడ్డి, హుస్నాబాద్ నుంచి బొమ్మ శ్రీరాం చక్రవర్తులు పోటీ చేయబోతున్నారు. ఇప్పటికే జిల్లా లోని గజ్వేల్‌లో మాజీ మంత్రి ఈటెల రాజేందర్, దుబ్బాక నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రఘు నందన్‌రావు పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. గజ్వేల్ ఈటెల రాజేందర్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. దుబా ్బకలో రఘునందన్‌రావు సైతం ఒక్క సెట్ నామినేషన్ దాఖలు చేసి ప్రచారాని ప్రారంభించారు. మొత్తం జిల్లాలో బిజెపి అభ్యర్థులు ఎవరన్న దానికి పార్టీ అధిష్టాన తెరదించింది.



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం తగదు

### జిల్లా కలెక్టర్ శరత్

**జోగిపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:** ఓటర్ల నమోదు ప్రక్రియకు సంబంధించిన ఫార్మ్ 6 జాబితా ఎట్టిపరిస్థితుల్లో బుధవారం నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ శరత్ ఎన్నికల అధికారులకు సూచించారు. మంగళవారం అందోలు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన ఎన్నికలకు సంబంధించిన వివిధ అధికారులతో ఆయన మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత వహించాలన్నారు. ఇవిఎంలు, మిగతాపరికరాలు అన్నీ సజావుగా పనిచేస్తున్నాయా లేదా అనేది ముందుగానే ఒకటికి రెండు సార్లు పరీక్షించుకోవాలన్నారు.ఎట్టిపరిస్థితుల్లో ఎన్నికల విధుల్లో ఎక్కడా నిర్లక్ష్యం చేయొద్దని, పొరపాట్లకు తావీయొద్దని హెచ్చరించారు.

## అందోలు అసెంబ్లీకి రెండు నామినేషన్లు

**జోగిపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:** అందోలు అసెంబ్లీకి మంగళవా రం మరో రెండు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి పాండు తెలిపారు. బహుజన ముక్తిమోర్చా నుంచి గుమ్మడి లక్ష్మన్, భారత చైతన్య యువజన పార్టీ నుంచి ఎర్రారం దేవదాస్ నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. వీటితో ఇప్పటివరకు ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి.

## జహీరాబాద్‌లో కాంగ్రెస్ జండా ఎగరేస్తాం

### -కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్


మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రానున్న శాసనసభ ఎన్నిక ల్లో జహీరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జండాను ఎగరేయడం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పద్దె సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా అభ్యర్థి చంద్ర శేఖర్ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని మద్యానికి బానిస చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విద్య, ఉపాధి వ్యవస్థ కోసం ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. పార్టీ అధి కారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై వివరించారు. ఇండ్లు నిర్మిం చుకునేందుకు 5లక్షలు, మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు, 18 సంవత్సరాలు పైబడిన విద్యార్థినులకు ఎలక్ట్రానిక్ స్కూటీలు అంది స్తామన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మొగుడం పల్లి మండలం ధనసిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ప్రతాప్‌కుల్కర్ణి తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోహీర్, ఝరాసంగం మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## కాషాయమయమైన గజ్వేల్ పట్టణం


గజ్వేల్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి శ్రేణులు

**గజ్వేల్, నవంబర్ 7 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణమంతా కాషాయ రంగు పులుముకున్నది. మంగళవారం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలుచేసిన సందర్బంగా గజ్వేల్ నియోజకవర్గంలోని పలు మండలాల నుండి బిజెపి నాయకులు ప్రజలను పెద్దఎత్తున పట్ట ణానికి తరలించారు. కోటమైసమ్మ దేవాలయం నుండి ఐఓసి కార్యా లయం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ర్యాలీ మధ్యాహ్నం 1 గంటల వరకు కొనసాగింది. అనం తరం ఐఓసిలోని ఆర్టీఓ కార్యాలయానికి చేరుకున్న బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, రాష్ట్ర బిజెపి యువజన నాయకుడు నందన్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బండారు మహేష్‌ల తో కలిసి రెండు సెట్ల నామివేషన్‌లు దాఖలు చేయగా అతని సతీమణి ఈటల జమున ఒక నామినేషన్ వేసింది. అంతకు ముందు ఈటల రాజేందర్ గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువు కట్టపై కార్యసిద్ధి ఆంజనేయస్వామిదేవాలయంలో, మహంకాళి అమ్మవారికి, కోటమైసమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గజ్వేల్‌లో నిర్వహించిన బిజెపి ర్యాలీతో ప్రజల్లో మరింత బలం పెంచుకుందని పలువురు అంటు న్నారు. ర్యాలీ కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గజ్వేల్ ఏసిపి రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు కప్పర ప్రసాద్‌రావు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, జశ్వంత్‌రెడ్డి, ఎల్లు రాంరెడ్డి, శశిధర్‌రెడ్డి, నందన్‌గౌడ్, బండారు మహేష్, మనోహర్‌యాదవ్, నాగుముదిరాజ్, గుంటుకు శ్రీను, గాడిపల్లి అనూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సురేష్‌శెట్కార్ ఖరారు

**నారాయణఖేడ్, నవంబర్ 7ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి సురేష్‌శెట్కార్‌ను ఖరారు చేశారు. ఆదిష్టాన వర్గం మూడో జాబితాలో ఈయన పేరును కేటాయించారు. సురేష్‌శెట్కార్ ఒకసారి నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా కొనసాగారు. జహీరాబాద్ పార్లమెంట్ నుంచి ఎంపీగా కూడా ఒక సారి గెలిచారు. 2004 సంవత్సరంలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎన్నో రోజులుగా టికెట్ కొరకు ఎదురుచూస్తున్న కార్యకర్తలు టికెట్ రావడంతో ఇకా ప్రచారంలో మునిగిపోనున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఆగమైపోతాం!

### మంత్రి హరీష్‌రావు



ప్రసంగిస్తున్న మంత్రి హరీష్‌రావు

**జోగిపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైపోవలం ఖాయమని, అన్నిరంగాల్లో వెనకబడిపోవటం తథ్యమని మంత్రి హరీష్‌రావు అన్నారు. మంగళవారంనాడు జోగిపేట మున్సిపాలిటి పరిధిలోని ఓ ఫంక్షన్‌హాలులో నిర్వ హించిన నియోజకవర్గ బూత్‌స్థాయి సమీక్షా సమావే శానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో కాం గ్రెస్‌కు అవకాశం ఇస్తే ఈరోజు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.గతంలో సంవత్సరాల తరబడి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ రాష్ట్రంకోసం ఏమి చేసిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలిసీతెలియక కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో అమల వుతున్న సంక్షేమ పథకాలు ఆగిపోతాయని హెచ్చరిం చారు. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించాలని, తమ ప్రభుత్వం హయాంలో ఏలాంటి పథకాలు అమలవుతున్నాయనే విషయాలను క్షుణ్ణంగా వివ రించి, మెజార్టీ పెరిగేలా చూడాల్సిన బాధ్యత బూత్ స్థాయికార్యకర్తలదేనని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో పదికి పదిస్థానాలను బిఆర్ఎస్ గెలు పొందేలా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఇకపోతే అందోలు కాంగ్రెస్ నేత తన అనుచరుడికి టికెట్ ఇప్పించుకోలేక అలకబూనారని, టికెట్లు అమ్ముకునే సంస్కృతి ఆపార్టీదని హేళన చేశారు. ఆలాంటి వారికి అవకాశం ఇస్తే రాష్ట్రాన్నే అమ్ముకుం టారని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లో అందోలులో స్థానికుడు చంటి క్రాంతికిరన్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం లో పార్లమెంటు సభ్యులు బి.బి.పాటిల్,అందోలు అసెంబ్లీ ఇంఛార్జ్ ఫారూక్‌హుసేన్, ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్, ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మెన్ బిక్ష పతి, జిల్లా పరిషత్ చైర్మెన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, రైల్వేబోర్డు మెంబర్ కాశీనాథ్, బిఆర్ఎస్ నాయకులు రాహుల్ కిరన్, మార్కెట్ కమిటి చైర్మెన్ పల్లె సంజీవయ్య, నాయకులు లింగన్న, నారాయణలతోపాటు నియో జకవర్గానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.



ఆవుల రాజిరెడ్డి తరపున తల్లి ప్రేమలమ్మ నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం

## నర్సాపూర్ అసెంబ్లీకి రెండు నామినేషన్‌లు దాఖలు

**నర్సాపూర్, నవంబర్ 7.ప్రభాతవార్త:** నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి మంగళ వారంరెండు నామినేషన్‌లు దాఖలు అయ్యాయని డిఏఓ సదానందం తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ అసెంబ్లీ స్థానానికి నర్సాపూర్ పట్టణానికి చెందిన చిక్కులపల్లి నవీన్‌కుమార్ స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి తరపున ఆయన తల్లి ఆవుల ప్రేమలమ్మ నామినేషన్ దాఖలు చేశారు. అయితే నామినేషన్‌లు దాఖలు చేసె చివరి సమయం వరకు ఒక్క నామినేషన్ దాఖలు కాలేదు.ఈ రెండు నామినేషన్ లు మాత్రమే దాఖలయ్యాయని ఆయన తెలిపసారు. ఈనామినేషన్‌ల దాఖలు చేసె గడువు ఈ నెల 10 వరకు ఉంటుందని డిఏఓ సదానందం తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి రాజేష్ సస్పెన్షన్

**సిద్దిపేట అర్బన్, నవంబర్ 7, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గం నారాయణరావుపేట మండలంలోన మాటిండ్ల గ్రామా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్‌రావుపేట గ్రామానికి చెందిన మునిగల రాజేష్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కొనయ్యగారి ఎల్లయ్య మంగళవారం తెలిపారు. గత కొన్ని రోజులుగా పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తూ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పార్టీ దృష్టికి రావడంతో మంత్రి హరీష్‌రావు అదేశాల మేరకు రాజేష్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వివరించారు.

## బిఆర్ఎస్ పాలనతో ప్రజలకు ఒరిగిందేమి లేదు

### -డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి

**కొండాపూర్, నవంబరు 7, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ హయాంలో ప్రజలకు ఒరిగిందేమి లేదని డిసిసి అధ్యఓరాలు తూర్పు నిర్మలజగ్గారెడ్డి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని గుంతపల్లి, గొల్లపల్లి, మునిదేవునిపల్లి, గడి మల్కాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాశ్‌రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను అమలు చేసి ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ మెనిఫెస్టోను బిఆర్ఎస్ కాపీ కొట్టిందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ గత ఎన్నికల్లో చేసిన హామీలను అమలు చేయడంలో విఫలంఅయ్యారని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ప్రభు, ఎంపిపి మనోజ్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటి చైర్మన్ కృపకుమార్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, శ్రీకాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, మమత విష్ణువర్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింలు, యూత్ అధ్యఓఉలు సునీల్, నాయకులు వెంకటేశం, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి


కాటకు సీటు రాలేదని ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలు

## కాట అనుచరుల నిరసన

**రామచంద్రాపురం, నవంబరు 7, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు శాసన సభ టికెట్‌ను కేటాయించకపోవడంతో కాట శ్రీనివాస్‌గౌడ్ అనుచరులు ఆందోళనకు పూనుకున్నారు. కాంగ్రెస్ అధిష్టానం సోమవారం రాత్రికి 3వ లిస్టు విడుదల చేయగా అందులో కాటా శ్రీనివాస్‌కు బదులుగా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరని మధు ముదిరాజ్ పేరు ఉండటంలో కాటా అభిమానులు ఆగ్రహావేశాలకు లోనాయ్యరు. సోమవారి రాత్రికి బీరంగూడ, అశోక్ నగర్, బిహెచ్ఈఎల్ కూడళ్లలో ఆందోళనకు దిగారు. జాతీయ రహదారిపై టైర్లు కాలుస్తూ, టిపిసిసి అధక్షులు రేవంత్‌రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి చిత్ర పటాలను దగ్ధం చేశారు. మంగళవారం ఉదయం కాటా శ్రీనివాస్‌గౌడ్ అనుచరులు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడుతున్న కాట శ్రీనివాస్‌ను కాదని ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మధు ముదిరాజ్‌కు టికెట్ ఇవ్వడం ఏమిటని నాయకులు ప్రశ్నిస్తున్నారు. పార్టీ తన తీరును మార్చుకుని కాట శ్రీనివాస్‌గౌడ్‌కు టికెట్ ఇస్తుందని కార్యకర్తలు,నాయకులు ఆశిస్తున్నారు.

### ఆధిష్టానం పునరాలోచించాలి:

**నారాయణఖేడ్, నవంబర్ 7 ప్రభాతవార్త:** నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి డాక్టరు పి.సంజీవరెడ్డి టీపీసీసీ ఉపాధ్యాక్షులకు టికెట్ కేటాయించకపోవ డంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భగ్గుమన్నారు. ఈ సందర్భంగా కిష్టా రెడ్డి నివాసగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలు ఆయన అభిమానులు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేస్తే ఆధిష్టానం కష్టపడే వారికి గుర్తించకుండా తమ ఇస్టానుసారంగా టికెట్ కేటాయించడంతో ఖేడ్‌లో డాక్టరు సంజీవరెడ్డి అభిమానులు నిరాశతో ఉన్నారు.కొన్ని సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలు చేపట్టిన ముందుండి చురుగ్గా కార్యకర్తలతో పనిచేసినా పార్టీలో గుర్తింపు ఇవ్వలేదన్నారు. ఆదిష్టానం డాక్టరు పి.సంజీవరెడ్డి టీపీసీసీ ఉపాధ్యాక్షులకు టికెట్ విషయంలో పునరాలోంచి టికెట్ కేటాయించాలని కార్యకర్తలు అన్నారు. లేనిఏడల తాము సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు తమ పదవులకు రాజీనామా చేసేందుకు సిద్దంగా ఉన్నా మన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.భోజిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ దిలిప్‌రెడ్డి, సర్పంచ్ కాశయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌విఐ ఉపాధ్యక్షులు రాజు, శంకరమ్మ, ఎంపీటీసీ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాదర్శుల సమస్యల పరిష్కారంకు కృషి

**మున్సిపాలిటి నవంబరు 7,ప్రభాతవార్త:**
జిల్లాలోని పంచాయతీ కార్యాదర్శుల సమస్యలను పరిష్కరించడానికి తాము ఎల్లప్పుడు తమ వంత కృషి చేస్తామని టిఎన్‌జీఓ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.డి.జావీద్‌అలీ,కార్యదర్శి రవిలు అన్నారు.జిల్లాలోని పంచాయతీ సెక్రెటరీలు, నూతన ఎన్నికైన టిఎన్‌జీఓ కార్యావర్గంను మంగళవారం సంగారెడ్డిలో పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యాదర్శుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళీ వాటి పరిష్కారంకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో అసోసియోట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్,వెంకటరెడ్డి,కోషాదకారి శ్రీనివాస్,ఫోరం అధ్యక్షులు ఇ.వెంకటేశ్వర్,కార్యవర్గ సభ్యులు నర్సింలు,గౌస్ హష్మీ, నిర్మల, రాజకుమారి, జనార్ధన్, కె.కృష్ణ, ఎం.శ్రీనివాస్, సుధారాణి పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పోరాడుదాం..కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధుముదిరాజ్



**పటాన్‌చెరు, నవంబర్ 7,ప్రభాతవార్త:**
కలికట్టుగా పోరాడుదాం.. పటాన్‌చెరు నియోజకవర్గ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేద్దాం అని ఆ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధుముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలం మధుముదిరాజ్‌కు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు.అనంతరం అక్కడి నుండి ఓపెన్ టాప్‌కార్‌లో ప్రజలకు అభివాదం చేస్తూ భారీ ర్యాలీ గా రుద్రారంలోని గణేష్ గడ్డ దేవాలయానికి చేరు కున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేయడంతో గణేష్ గడ్డలోని సిద్ది గణపతి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలకు పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి తనకు వస్తున్న ఆదరణ, క్షేత్రస్థాయిలో సర్వే రిపోర్ట్‌లను చూసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను గుర్తించి పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేశారని తెలి పారు. 60 లక్షల మంది ప్రజలున్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరిస్తే రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలంతా తన పక్షాన నిలబడి పోరాటం చేశారన్నారు. వారందరి పోరాటం ఫలితంగానే కాంగ్రెస్‌అధినేత్రి సోనియాగాంధీ ప్రజల ఆకాంక్షను పరిగణలోకి తీసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించారన్నారు.
మన జాతిని ఆదరించి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను కేటాయించి గుర్తించినందుకు యావత్ తెలంగాణ ముదిరాజ్ సామాజీక వర్గంతోపాటు సబ్బండ వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. మన ఆదరించిన సోనియా గాంధీ నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాసగౌడ్ సలహా లతో ఎన్నికల సంగ్రామం లో ముందుకు వెళ్తానని తెలిపారు. పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచార సారధిగా కాటా శ్రీని వాస్‌గౌడ్ వ్యవహ రిస్తారని వెల్లడించారు. క్షేత్ర స్థాయి లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పనిచేయాలని ఎన్ఎంఆర్ యువసేన సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కౌన్సిలర్లు

## బిఆర్ఎస్ పార్టీకి ముగ్గురు కౌన్సిలర్ల రాజీనామా

**జోగిపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:** అందోలు-జోగిపేట మున్సి పాలిటీలో బిఆర్ఎస్‌కు షాక్ తగిలింది. ఏకంగా ముగ్గురు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయటంతోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరుతు న్నామని తెలిపారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 12, 14, 20వ వార్డులకు చెందిన కౌన్సిలర్లు కొరబోయిన నాగరాజు(నాని), దుర్గేష్, చందర్‌నాయక్‌లు మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వ హించారు. మున్సిపల్ అభివృద్ధి విషయంలో శాసనసభ్యులు క్రాంతికిరణ్ వైఖరి నచ్చకే పార్టీని వీడుతున్నామని పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్మన్‌ను వెనుకేసుకురావటం, తమకు సహకరించపోవటం సాధారణంగా మారిపోయిందని, ఈ పరిస్థితుల్లో బిఆర్ఎస్‌లో కొనసాగటం తమకు ఏమాత్రం ఇష్టం లేదని, దామోదర్ రాజనర్సింహ సమక్షంలో బుధవారంనాడు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నామని వారు తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిజెపి అభ్యర్థి



నామినేషన్ దాఖలు చేస్తున్న బిజెపి అభ్యర్థి రామచందర్ రాజనర్సింహా

**జహీరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** జహీరాబాద్ శాసన సభ స్థానానికి జరుగున్న సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ తరఫున శిలారపు రామచందర్ రాజనర్సింహా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. డిసిసిబి మాజీ అధ్యక్షులు యం జైపాల్‌రెడ్డి, బిజెపి నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రామచంద్రా రాజనర్సింహా సతీమణితో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డికి నామినేషన్ పత్రాలను అందచేశారు. ఈ నెల 10వ తారీఖున మరో మారు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు రాజనర్సింహా వివరించారు.

### ఇండిపెండెంట్ అభ్యర్థుల నామినేషన్...

శాసనసభ స్థానానికి మంగళవారం పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి పేర్కొన్నారు. మహుజన ముక్తి పార్టీ తరఫున న్యాల్‌కల్ మండలం బసంత్‌పూర్ గ్రామానికి చెందిన బి చంద్రకాంత్ నామినేషన్ వేశారు. అయితే నామినేషన్‌కు అవసరమైన 10వేల రూపా యల రుసుమును 10రూపాయల నాణేలను అందచేసేందుకు యత్నించ గా అధికారి అనుమతించకపోవడంతో 5వేల నగదును చెల్లించి నామి నేషన్ వేశారు. జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామానికి చెందిన బి రాములు స్వతంత్ర అభ్యర్థిగా, ధర్మాసమాజ్ పార్టీ తరఫున కోహీర్ మండలం మనియార్‌పల్లి గ్రామానికి చెందిన మ్యాతరి మహేందర్‌లు నామినేషన్‌లు వేసినట్లు వెంకారెడ్డి ప్రకటించారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపిడిఓ

**అల్లాదుర్గం, నవంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని ముప్పారం, చిల్వర్, నడిమితాండాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఎంపిడిఓ శంకర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ఫర్నిచర్ లాంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయలు ఏర్పాటు చేస్తామని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ విజయ్‌కుమార్, ఎంపిఓ షేక్ సయ్యద్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## వాహనం తనిఖీ.. రూ. 66వేల స్వాధీనం

**న్యాల్‌కల్, నవంబరు 7, ప్రభాతవార్త:** కారులో ఎలాంటి పత్రాలు అందుబాటులో పెట్టుకోకుండా తరలిస్తున్న నగదును స్వాధీనం చేసుకు న్నట్లు ఎసై రాము నాయుడు పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం రాష్ట్ర సరిహద్దులోని హుసెల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టు వద్ద కర్ణాటకలోని బాల్కి నుంచి హైద్రాబాద్ వైపు వెళుతున్న కారును తనిఖీ చేయడం ప్రమోద్ వద్ద 66వేల 2వందల రూపాయలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

## హరీష్‌రావుకే సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మానాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట నియోజకవర్గంలో పలు కుల సంఘాల ప్రతినిధులు మంత్రి తన్నీరు హరీష్‌రావుకే తమ సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మాణాలు అందిస్తున్నారు.సిద్దిపేట పట్టణంలోని 14, 17వ వార్డులో గ్రీన్ కాలనీ ముదిరాజ్ సంఘం నూతన సంఘం ఏర్పాటు చేశారు. సిద్దిపేట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మిద్దె రవి, జెఎసి పట్టణ అధ్యక్షులు చెంది శ్రీనివాస్, జెఎసి నాయకులు పడిగే ప్రశాంత్, సుతారి రాజు, జిల్లెల్ల సుధాకర్, తొడెంగల నవీన్‌ల అధ్వర్యంలో మంత్రి హరీష్ రావుకే తమ సంపూర్ణ మద్దతు అందిస్తామని తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మా నాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజుకు అందించారు. అలాగే సిద్దిపేట నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు మంత్రి హరీష్‌రావుకే సంపూర్ణ మద్దతు అందిస్తామని పట్టణంలోని శివానుభవ మండపంలో ఏకగ్రీవ తీర్మాణం చేసి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి, రాజనర్సులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎనాలేని కృషి చేసిందన్నారు. సెలూన్‌లపై అధారపడి జీవిస్తున్న వారికి ఉచిత కరెంటు పథకంతో ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయిరాం, కనకరాజు, మోహన్‌లాల్, ధర్మ, నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.


హరీష్‌రావుకే సంపూర్ణ మద్దతు అంటూ తీర్మాన ం అందిస్తున్న దృశ్యం

## వ్యవసాయ మార్కెట్‌లో అన్నదాతల చెమట 'తడిసి ముద్దయింది'!

- మార్కెట్‌లో ధాన్యం తడవకుండా కప్పేందుకు కవర్లు ఇవ్వని మార్కెట్ అధికారులు

-లబోదిబోబంటునన రైతాంగం..3వేల క్వింటాళ్ళ దాన్యం నీళ్ళపాలు



మంగళవారం కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం

**హుస్నాబాద్, నవంబరు7, ప్రభాతవార్త**

హుస్నాబాద్ ప్రాంతంలో అకాలంగా కురిసిన వర్షంతో ధాన్యం నీటమునిగిపోయింది. ఇటీవల రెండు మూడు రోజులుగా వాతావరణ కేంద్రం ఒకవైపు ప్రకటన చేసిన పరిస్థితిలో హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ అధికారులు, పాలకవర్గం కానీ స్పందించకుండా రైతాంగానికి ధాన్యం మార్కెట్‌లో ఆరబోయకుండా ఉండాలని చెప్పి ముందస్తుగా ఎలాంటి హెచ్చరికలు చేయకపోవడం పైగా హఠాత్తుగా వర్షం కురియడంతో ధాన్యంపై కప్పడానికి వారికి టార్పాలిన్ కవర్లు అందిచకుండా నిర్లక్ష్యంగా వ్యవహారించిన మూలంగా రైతాంగానికి చెందిన దాదాపు రెండు నుండి మూడు వేల క్వింటాళ్ళ వరకు ధాన్యం తడిసి ముద్దయిపోయింది. తమ కళ్ళ ఎదుటే ధాన్యం తడిసి ముద్దయిపోతుంటే తట్టుకోలేక అన్నదాతలు బోరున విలపించాల్సిన దైన్యపరిస్థితి నెలకొంది. తడిసిన ధాన్యంను రైతాంగం అబోదిబోమంటూ గగ్గోలు పెడుతోంది. హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్‌లో అన్నదాతలకు వాతావరణ హెచ్చరిక విషయంపై అవగాహన కల్పించకపోవడం ధాన్యం తడవకుండా ఉండేలా కవర్లు అందించకపోవడంపై రైతాంగం అధికారులు, పాలకవర్గం తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంకా రానున్న రోజుల్లో సైతం వర్షం కురిసే అవకాశాలున్నందును ధాన్యం మొలకెత్తే అవకాశం ఉందని రైతాంగం ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై రైతు ఐక్యతాసంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ స్పందిస్తూ అన్నదాతలు నష్టపోకుండా ఆదుకుంటూ చర్యలు చేపడుతూ మార్కెట్‌లో ధాన్యంపై కప్పేందుకు కవర్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## బిఆర్ఎస్‌వి రాష్ట్ర, జిల్లా స్థాయిలో సిద్దిపేట వాసులకు చోటు

**సిద్దిపేట రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త :**

సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన విద్యార్థి నాయకులకు రాష్ట్ర, జిల్లా స్థాయి బిఆర్ఎస్‌విలో మంత్రి తన్నీరు హరీష్‌రావు చోటు కల్పించారు. గతంలో జిల్లా సమన్వయకర్తగా పని చేసిన మెరుగు మహేష్‌ను సిద్దిపేట నియోజకవర్గ యూత్, విద్యార్థి విభాగాల ఎన్నికల సమన్వయ కర్తగా నియమించారు. సిద్దిపేట పట్టణానికి చెందిన విద్యార్థి నాయకులు కంకటి నవీన్‌గౌడ్‌ను విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, సీనియర్ విద్యార్థి విభాగం నాయకులు రెడ్డి యాదగిరి ముదిరాజ్‌నెఉ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో విద్యార్థి విభాగంలో చోటు కల్పించిన మంత్రి హరీష్‌రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి హరీష్‌రావు అప్పగించిన బాధ్యతలను విధిగా నెరవేరుస్తామన్నారు.

## ఆశీర్వదించి అవకాశమిస్తే నర్సాపూర్‌ను అభివృద్ధి చేసి తీరుతా

### కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి



కౌడిపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవులరాజిరెడ్డి తదితరులు

**కౌడిపల్లి, నవంబర్ 7.ప్రభాతవార్త:**

మండల పరిదిలోని కూకుట్లపల్లి బుజిరంపేట, వెంకటాపూర్, మహమ్మద్‌నగర్, కొత్త చెరువుతండా, మనంతాయపల్లి తండా, పీర్యాతండా, సలాబత్‌పూర్ తదితర గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయా గ్రామాల్లో రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి అవకాశమిస్తే నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలను ఖచ్చితంగా అమలు చేస్తానని హామీఇచ్చారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమిలేదన్నారు తమ బిడ్డగా ఆశీర్వదిస్తే అందరికి అవందుబాటులో ఉండి అభివృద్ధికి బాటలు వేస్తానని అన్నారు. ఈ సందర్బంగా రాజిరెడ్డి ప్రచారాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు డప్పు, మేళాలతో టపాసుల మోతతో ఘనంగా స్వాగతం పలికారు. జై కాంగ్రెస్ జైజై కాంగ్రెస్ అంటూ గ్రామాల్లో ప్రచారం హోరెత్తించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు రఘు, యూత్ అధ్యక్షులు ధన్‌సింగ్, నాయకులు ప్రవీణ్‌ండ్డి, పామ్ శేఖర్, లక్ష్మణ్ నాయక్, పాషా, పర్వతాలు, సాలె రాములు, కిషన్‌గౌడ్, గోపాల్, రాములు, హీర్యానాయక్, భారీగా కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## సామాజిక మాద్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

-ఇంపాక్ట్ ఫౌండేషన్ నేషనల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ వెంకటరావు

**హుస్నాబాద్, నవంబరు7, ప్రభాతవార్త**

విద్యార్థులు సామాజిక మాద్యమాలకు దూరంగా ఉండాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ వెంకటరావు అన్నారు. మంగళవారం రోజున పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్బంగా వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కాలానికి అనుగునంగా జీవన నైపున్యాలు పెంపొందించుకోవాలన్నారు. తద్వార ఎలాంటి సమస్య వచ్చిన సరైన నిర్ణయం తీసుకునేలా తయారు కావచ్చున్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో సెల్‌ఫోన్ వినియోగం ఎక్కువ ఉందని దానిని తగ్గించుకోవాలన్నారు. సామాజిక మాద్యమాలకు విద్యార్థులు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదన్నారు. చిన్నతనం నుండి ఇంటి వద్ద వారు వారి తల్లితండ్రులకు పనుల్లో చేదోడువాదోడుగా ఉండాలన్నారు. ఉన్నత చదువులు చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ అల్లి శైలేందర్, ఇంపాక్ట్ డైరెక్టర్లు సాయిబాబు, తిరుపతి, ట్రైనర్లు సూరజ్, రమాదేవితో పాటు పాఠశాల అధ్యాపకబృధం పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో నామినేషన్ దాఖలు

-ఆడబిడ్డలాగ ఆశీర్వదించండి

-ప్రజలనుంచి మంచి స్పందన ఉంది

- నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

-మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి




.మెదక్ రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్న మెదక్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు

**మెదక్ అర్బన్, నవంబర్ 7.ప్రభాతవార్త:**

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి స్వగ్రామం కోనాపూర్ పోచమ్మ ఆలయంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం ఎడుపాయల వనదుర్గా అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మెదక్ రిటర్నింగ్ కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్ లను దాఖలు చేశారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మెదక్ నియోజకవర్గం ప్రజలు నాకు చేదోడువాదోడుగా నిలిచి ముందున్నారని పేర్కొన్నారు. తెలంగాణరాష్ట్రంవచ్చిన తర్వాత కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి పలుఅభివృద్ధి కార్యక్రమాలు ముందు ఉంచానని అన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రి ఆశీస్సులతోజిల్లా హెడ్ క్వాటర్ అయ్యింది. అన్నారు. వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్ళాలనే ఉద్దేశ్యంతో సాగునీటి కోసం ఎంఎన్ కెనాన్, ఎఫ్ఎన్ కెనాల్ కు లైనింగ్ చేసి పంటపొలాలకు సాగునీరు అందించామన్నారు. మిషన్ కాకతీయ ద్వార చెరువులను పునరుద్ధరించడం జరిగిందన్నారు. ఎన్నోఏండ్ల నుంచి కలలాగే మిగిలిపోతాయనుకున్న కార్యక్రమాలు మెదక్ కలెక్టరెట్, ఎస్పీ కార్యాలయం, రైల్వే, మెడికల్ కాలేజీని ఏడు సంవత్సరాల్లో తీసుకొచ్చామని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ఆడబిడ్డలాగా ఆశీర్వదిస్తున్నారని ప్రజల దగ్గర నుంచి మంచి స్పందన ఉందన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని ప్రజల ఆశీస్సులతో మరింత ముందుకు తీసుకెళ్ళే విదంగా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. పద్మాదేవేందర్‌రెడ్డి తరపున మరో నామినేషన్ సెట్‌ను మున్సిఫల్ చైర్మన్ చంద్రపాల్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మెదక్ రిటర్నింగ్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జునగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలవాల్సింది...దొరలు కాదు...ప్రజలు

-ఎమ్మెల్యే నియోజకవర్గానికి చేసిందేమి లేదు

-రోహిత్ గెలిచినా మళ్లి బిఆర్ఎస్‌కే వెళ్తాడు

-గెలిపిస్తే అభివృద్ధి అంటే చూపిస్తా



మాట్లాడుతున్న బిజెపి అభ్యర్థి పంజా విజయ్ కుమార్

**చిన్నశంకరంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:**

కుటుంబ దొరల పాలన నుండి రాష్ట్రానికి విముక్తి కావాలంటే భాజాపా గెలిచి తీరాల్సిందే అని మెదక్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి పంజా విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు చిన్నశంకరంపేట పట్టణంలోని శ్రీ సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని రుద్రారం, చందంపేట, ధర్పల్లి, సూరారం, భాగీర్తిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ దొరల పాలనకు చరమగీతం పాడాలన్నారు. బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన బిజెపిని ప్రజలు ఆదరించాలన్నారు. మెదక్ ఎమ్మెల్యే నియోజకవర్గానికి చేసిందేమి లేదన్నారు. తన స్వంత గ్రామాన్ని అభివృద్ధి చేయని ఎమ్మెల్యే, నియోజవర్గాన్ని ఎం అభివృద్ధి చేస్తుందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాలకులు దనదాహంతో ఉన్నారని, ప్రజలపై ప్రేమ లేదన్నారు. ఎమ్మెల్యేకు కొబ్బరి కాయ కొట్టడం, రిబ్బన్ కట్ చేయడం మాత్రమే వచ్చన్నారు. ఎమ్మెల్యే భర్త తన స్వంత గ్రామ రైతులను మోసం చేశాడని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ వారు చేసేది ఏమి లేదని, కేవలం కాలయాపన మాత్రమే చేస్తున్నారన్నారు. జడ్పీటీసీగా గెలిచినప్పటికి ఎమ్మెల్యే వల్లే పార్టీ నుండి బయటకు వచ్చానని అన్నారు. చిన్నశంకరంపేట పట్టణం చుట్టూ చాలా పరిశ్రమలు ఉన్నప్పటికి అభివృద్ధిని గాలికొదిలేసి సంపదపైనే దృష్టి పెట్టారని అన్నారు. డిప్యూటీ స్పీకర్ హోదా ఉన్నప్పుడే నియోజకవర్గానికి ఏమి చేయలేదని, మళ్లి గెలిస్తే ఎం చేస్తారని ప్రశ్నించారు. ప్రధాని మోది రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తామే చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మైనంపల్లి హనుమంతరావు గెలిచినా చేరేది మళ్లి బిఆర్ఎస్‌లో అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చేందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యమతుందన్నారు. పేదల సమస్యలు తీరాలంటే బిజెపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ పోరాటాల గడ్డ అని, పదవుల కోసం పాకులాడే వ్యక్తి పంజా విజయ్ కాదని, పేదల ప్రజల అభివృద్ధికి పాటు పడే వ్యక్తి అని అన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మండలాధ్యక్షుడు పోగుల రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేష్‌గౌడ్, జిల్లా నాయకులు లింగాగౌడ్, నరేందర్‌రెడ్డి, దశరథ్, నల్లాల విజయ్ కుమార్, మధు సుదన్ తదితరులు పాల్గోన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే పట్నం

**కొడంగల్, నవంబర్ 7ప్రభాతవార్త**

అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే పట న్నం నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌కాలనీలో పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గతంలో పాలించిన నాయకులు కొడంగల్ అభివృద్ధిని విస్మరించడంతోనే కొడంగల్ వెనుకబాటుకు గురైందని, తాను ఎమ్మెల్యేగా 5 ఏళ్ళ కాలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అన్నివర్గాల ప్రజలకు అందించడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో కొడంగల్ అభివృద్ధికి పుష్కలంగా నిధులు మంజూరీ చేయించినట్లు చెప్పారు. గ్రామాల్లో అభివృదవ్ధి పనులతో పాటు రైతుబంధు, పింఛన్లు, కళ్యాణలక్ష్మీ, రైతుభీమా, దళితబంధు తదితర పథకాలను పార్టీలకతీతంగా అందించడం జరిగిందన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే అసంపూర్తి పనులను పూర్తి చేయిస్తానని మమీ ఇచ్చారు. ఎమ్మెల్యే సమక్షంలో గాంధీనగర కాలనీవాసులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే దౌల్తాబాద్ మండలంలోని అంతారం గ్రామానికి చెందిన యువకులు, కాంగ్రేస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ రమేష్‌బాబు, యూ. రమేష్‌బాబు, కె. దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల మాటలు నమ్మిమోసపోతే గోసతప్పదు

-పూడూరులో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి



పూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

**పూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :**

ప్రతిపక్షాలు చెప్పే అబద్దపు ప్రచారాలను నమ్మి మోసపోతే గోసతప్పదని పరిగి ఎమ్మెల్యే, బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్‌రెడ్డి హెచ్చరించారు. మండళవారం పూడూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలు రైతుబంధు, రైతుభీమా, 24గంటల కరెంటు, దళిత బంధువంటి సంక్షేమ పథకాలను కూడా నెరవేర్చారన్నారు. గత 55 సంవత్సరాలు దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వారంటీలేని గ్యారంటీ కార్డులను ప్రవేశ పెట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. 5 సంవత్సరాలలో సంవత్సరానికో సిఎం మారుతారని ఎద్దేవచేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, ఆసరా పింఛిన్, తదితర సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేశామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనకు మళ్లీ ఓటువేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు కొప్పుల అనీల్‌రెడ్డి, ఎంపిపి మల్లేశం, జడ్పీటీసీ మేఘమాల ప్రభాకర్‌గుప్తా, పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, సర్పంచులు వినోద్‌గౌడ్, బుచ్చన్న యాదవ్, సంధ్యా భాస్కర్‌రెడ్డి, నవ్యానర్సింహ్మారెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజేందర్, రాకంచెర్ల తిరుమలనాథ దేవస్థానం చైర్మన్ నర్సింహ్మా, మండల బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు అర్చనారెడ్డి, అజీం, దేవనోనిగూడెం వెంకటయ్య, లక్కం సత్యనారాయణ, ఆదిల్, అమీర్‌అలీ, సిహెచ్ నర్సింహ్మా పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కసిరెడ్డి విజయమే లక్ష్యంగా పనిచేస్తాం

-మాడ్గుల కాంగ్రెస్‌లో గ్రూపులు లేవు

-'వార్త కథనంపై నాయకుల స్పందన

-సమావేశంలో నాయకులు



ఐక్యత చాటుతున్న కాంగ్రెస్ నాయకులు

**మాడ్గుల, నవంబర్07, ప్రభాతవార్త:-**

మాడ్గుల కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపుల తగాదాలు లేవని, కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం లాంటిదని ఎలాంటి సంక్షోభం లేదన్నారు మాడ్గుల మండల కాంగ్రెస్ నాయకులు భట్టు కిషన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లుగౌడ్, పద్మారెడ్డి, కొండల్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం 'వార్త' దిన ప్రతికలలో మాడ్గుల కాంగ్రెస్‌లో ఎవరి దారి వరిదే అనే శీర్షికతో వార్త పచరించడం జరిగింది. దీంతో నాయకులంత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారయణరెడ్డి ప్రచారంలో పాల్గోని విజయవంతం చేశారు. మండలంలోని అన్నెబోయిన్‌పల్లి నుండి కుబ్యతాండ వరకు కార్యక్రమాని విజయవంతం చేశారు. అనతరం ప్రత్యేక సమావేశం ఏర్పటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాడ్గుల కాంగ్రెస్ పార్టీలో గ్రూపులకు తావు లేదని నాయకులం అందరం కలసికట్టుగా పని చేసి కసిరెడ్డి నారయణరెడ్డి విజయం కోసం కృషిచేస్తామన్నారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఎకమై కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండ ఎగురడం కాయం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ దృష్ట పాలనకు చమరగీతం పాడుతాం అన్నారు. బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధిపై మాట్లాడకుంగా సోషల్ మీడియా ద్వారా ఆసత్య అరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారయణరెడ్డి పై అసత్య అరోపణలు చేస్తున్నారని మండిపడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి, జగన్‌గౌడ్, శేకర్‌గౌడ్, అనిల్‌గౌడ్, గోపి నాయక్, అందుగుల రాజు, జంగయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రలోభాల నాయకులు ఎన్నికల తరువాత కనిపించరు

-బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి

**ఇబ్రహీంపట్నం, నవంబర్07, ప్రభాతవార్త:-**

ప్రలోబాలకు గురిచేసే నాయకులు ఎన్నికల తరువాత కనిపించరని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బొంగుళూరు సమీపంలోని జరిగిన బిఆర్ఎస్ భూత్ స్థాయి, కన్వీనర్లు, అధ్యక్షులు, ముఖ్యనాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల కోరకు మాత్రమే వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మరని అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండి చేదోడువాదోడుగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటారని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఇంటి ముందు అభివృద్ధి, కంటి మందు సంక్షేమంతో ముందుకెలుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, సత్తు వెంకటరమణ రెడ్డి, వంగేటి లక్ష్మరెడ్డి, సత్తయ్య, చంద్రయ్య, ఎంపీపీ కృపేష్, నర్మాద, జడ్పీటీసీ జంగమ్మ, అక్బర్‌ఖాన్, రమేష్‌గౌడ్, బుగ్గ రాములు, కిషన్‌గౌడ్, చీరాల రమేష్, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

## పోచారం మున్సిపల్‌లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



పోచారం మున్సిపల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి గెలువు కొరకు ప్రచారం నిర్వహిస్తున్న చైర్మన్ బి. కొండల్‌రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్‌లో గడప గడపకు మల్లన్న అనే నినాదంతో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు 12,13,18 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి, చైర్మన్ బి. కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు వివరిస్తూ మల్లారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. మున్సిపల్‌లో గత నాలుగేండ్లుగా చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ, చేపట్టబోయే పనులకు హామీలిస్తూ చైర్మన్ కొండల్ రెడ్డి ఓటర్లను మల్లారెడ్డికి ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, కౌన్సిలర్లు సామలశ్రీలతబుచ్చిరెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్‌రావు, బద్దం మమతజగన్‌మోహన్ రెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, సాయిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్, ఎండీ. అక్రం అలీ నాయకులు కేఎం. రెడ్డి, సామల సందీప్ రెడ్డి, జితేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లో ఒక నామినేషన్‌లు దాఖలు




నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థి

**కొడంగల్, నవంబర్ 6ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొడంగల్ అసెంబ్లీ-72 స్థానానికి మంగళవారం ఒక నామినేషన్ రావడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. బీజేపీ పార్టీ నుంచి కూర వెంకటయ్య ఒక సెట్ నామినేషన్‌లను దాఖలు చేయడం జరిగిందన్నారు.

## కొర్రెముల గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటీ ప్రచారం



మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి గెలుపును కోరుతూ ఇంటింటీ ప్రచారం నిర్వహిస్తున్న కొర్రెముల గ్రామ నాయకులు.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి గెలుపును కోరుతూ మండలంలోని కొర్రెముల గ్రామంలో మంగళవారం గ్రామ నాయకులు ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. గత అయిదేండ్లుగా మంత్రిగా మల్లారెడ్డి కొర్రెముల గ్రామంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఓట్లేయ్యాలని కోరుతూ గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటీకి తిరిగి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమంలో వార్డు సభ్యులు యెరుకల దుర్గారాజు గౌడ్, డి. ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ బొడ్డు నాగార్జున, నాయకులు మల్లేశ్, సంతోశ్ తదితరులున్నారు.

## వైఎస్సార్‌టీపీకి కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం రాజీనామా

-రాజీనామ పత్రాన్ని షర్మిలకు పంపించిన ఇబ్రహీం వెల్లడి



పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎం.డి.ఇబ్రహీం.

**షాద్‌నగర్, నవంబర్ 7, (ప్రభాతవార్త) :**

వైఎస్సార్‌పై అభిమానంతో ఆయన తనయ పార్టీ స్థాపించిన నాటి నుంచి ఆమె వెంటే నడిచామని, కానీ ఆమె వ్యవహార శైలి పార్టీ నాయకులను మోసం చేసే విధంగా ఉండటంతో పార్టీ సభ్యత్వానికి, కోఆర్డినేటర్ పదవికీ రాజీనామ చేయడం జరిగిందని ఎం.డి.ఇబ్రహీం మంగళవారం మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైఎస్ షర్మిలమ్మ తన ఇష్టానుసారంగా నిర్ణయాలను తీసుకొని పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాయకులను, కార్యకర్తలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పార్టీ తరుపున ఎన్నికల్లో అభ్యర్థులు నిలబడటానికి ఎంతో మంది ధరఖాస్తులు చేసుకుంటే వాటిని తుంగలో తొక్కి తన స్వార్థ రాజకీయాలు చేశారని ఆయన మండి పట్టారు. ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎలాంటి చర్చలు జరపకుండా ఒక్కతే నిర్ణయాలు తీసుకోవడంతో నేడు ఎంతో మంది నాయకులు, కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో ఉండాల్సిన పరిస్థితి తలెత్తిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నాయకురాలుతో తాము పనిచేయలేకపోతున్నామని, వైఎస్సార్ అంటే అభిమానంతోనే ఇంత కాలం ఆ పార్టీలో కొనసాగడం జరిగిందన్నారు. నేటి వైఎస్సార్ టీపీ పార్టీ సభ్యత్వానికి, కోఆర్డినేటర్ పదవీకి పూర్తిగా రాజీనామ చేయడం జరిగిందని, ఆ పత్రాన్ని సహితం షర్మిలమ్మకు పంపించామని ఆయన మీడియాకు వివరించారు.

## నామినేషన్ వేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమరేందర్




నామినేషన్ వేస్తున్న ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుంద్రపల్లి అమరేందర్

**మహేశ్వరం, నవంబర్ 7(ప్రభాతవార్త):**

ధర్మ సమాజ్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుంద్రంపల్లి అమరేందర్ ధర్మ సమాజ్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ మంగళవారం వేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గాన్ని నేటి వరకు అగ్రకులాలే రాజ్యమేలుతున్నాయని అన్నారు. నూటికి 90 శాతం ఉన్న బీసి, ఎస్సీ, ఎస్టీలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని అన్నారు. అందుకే ధర్మసమాజ్ పార్టీ బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారంలోకి రావాలంటే ధర్మసమాజ్ పార్టీతో సాధ్యమైతుందని తెలిపారు. అణగారిన కులాలకు అనేర ప్రలోభాలకు గురిచేసి నా వైపు రావాల్సిన నా ప్రజల ఓట్లను మోసంతో వేయించుకుని రాజ్యానికి వస్తున్నారని మండిపడ్డారు. ధర్మ సమాజ్‌పార్టీ నా 90 శాతం ప్రజల వైపు నిలబడి ధర్మ యుద్ధం చేయడానికి మహేశ్వరం గడ్డపైన ధర్మ సమాజ్ పార్టీ జెండా వేయుటకు నా బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదిస్తారని, మీ బిడ్డగా కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జాషువా, భాస్కర్, మహేష్, అంజయ్య, మహిపాల్, ప్రభాకర్, ప్రశాంత్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో జోరందుకున్న కారు: భారీగా చేరికలు



రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మాజీ సర్పంచ్

## కాంగ్రెస్‌లో చేరిన ముద్దాయిపేట మాజీ సర్పంచ్

**పుల్కల్, నవంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని ముద్దాయిపేట గ్రామ మాజీ సర్పంచ్ మాణయ్య అనుచరులతో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనుచరులతో కాంగ్రెస్‌లో చేరిన మాణయ్యను అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి, సిడబ్ల్యూసి శాశ్వతసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరేందుకు ఆయా పార్టీల నాయకులు ఉత్సాహం పడుతున్నారని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌లో కార్యకర్తలకు సముచిత స్థానం

**ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

**రామచంద్రాపురం, నవంబరు 7, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌పార్టీలో యువ కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్‌సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి, బిహెచ్ఈఎల్ కాలనీలకుచెందిన అశ్వింత్, శ్రీనివాస్, భాను, హరికృష్ణ ఆధ్వర్యంలో 120 మంది యువకులు మహిపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువాలు కప్పి కారెక్కించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ప్రమోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన పొట్టిపల్లి కాంగ్రెస్ నాయకులు



చింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట, నవంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని పొట్టిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు 20మంది మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సర్పంచ్ ఇంగ్లపు అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు పి మహేంద్రనాథ్, నాయకులు పి.ఉదయ.భాస్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు బేగరి మాణయ్య, బేగరి బాలరాజు, బేగరి బుజంత్‌రావు, బేగరి సుజంత్ రావు, కొర్మణి శేఖర్, కొర్మణి రమేష్, హన్మయిపేట సంతోష్, ఇంగ్లపు యేసయ్య, తలారి చంద్రయ్య, మహిళా కార్యకర్తలు పడకంటి సుశీల, పడకంటి వినోద, బేగరి అంబమ్మ, బేగరి రత్నమ్మ, కొర్మణి శివలీలలు బిఆర్ఎస్‌లో చేరగా బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి కారెక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, నాయకులు నరేష్‌గౌడ్, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గూటికి...



బిఆర్ఎస్‌లో చేరుతున్న 24వ వార్డు కాంగ్రెస్ నేతలు

**సదాశివపేట, నవంబరు 7, ప్రభాతవార్త:** పట్టణంలోని 24వ వార్డు నుంచి కో-ఆప్షన్ సభ్యులు కలీంపటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు అలీ, హర్షద్, రషీద్, అఫ్రోచ్, సమీర్‌లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు చింత ప్రభాకర్ కండువాలు కప్పి కారెక్కనిచ్చారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చింత ప్రభాకర్ అన్నారు. పికెఎల్ పి-2: పుల్కల్ సర్పంచ్ శ్రావణ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లోకి చేర్చుకుంటున్న అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ

## కాంగ్రెస్‌లో చేరిన పుల్కల్ సర్పంచ్



కాంగ్రెస్‌లో చేరిన పుల్కల్ సర్పంచ్ శ్రావణ్‌కుమార్

**పుల్కల్, నవంబరు 7, ప్రభాతవార్త:** పుల్కల్ గ్రామ సర్పంచ్, బిజెపి నాయకులు శ్రావణ్‌కుమార్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సర్పంచ్, అనుచరులతో అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికార.

## మిర్జాపూర్(బి)లో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**న్యాల్‌కల్, నవంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మరోమారు అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై నాయకులు వివరించారు. కాంగ్రెస్ మాయమాటలు విని మోస పోవద్దని సూచించారు.కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మున్వార్ రవీందర్, మాజీ అధ్యక్షులు ఎల్‌చెల్ నర్సింహారెడ్డి, జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసోద్దీన్, నాయకులు తిరుమల బక్కారెడ్డి, రాజేందర్‌రెడ్డి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

**చిన్నశంకరంపేట, నవంబర్ 7,ప్రభాతవార్త:**

జరిగే ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ చంద్రశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహిళా ఓటర్లు 1541, పురుష ఓటర్లు 14544 ఉన్నారని, 1290 ఓటర్లు నూతనంగా చేరినట్లు వివరించారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. వంద శాతం ఓటు హక్కును నమోదు చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు.

**నారాయణఖేడ్, నవంబర్ 7 ప్రభాతవార్త:**

నామినేషన్ తేదీలు దగ్గరపడుతున్న సమయంలో బిఆర్ఎస్ పార్టీలోకి పెద్దఎత్తున కాంగ్రెస్, బిజేపీ నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలంలోని ఉజలంపాడ్ పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రెండు మార్లు తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన ప్రజల రుణం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా తీర్చుకుంటానన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన నారాయణఖేడ్‌లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి సీఎం కేసీఆర్‌తో ఖేడ్ అభివృద్ధికి నిధులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

మంజూరు చేయించానన్నారు. నారాయణఖేడ్‌లో నూతనంగా మూడు మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అనంతరం గిరిజన తండాల ను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత మన సిఎం కేసీఆర్‌దే అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ అధ్యక్షులు జార మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షురాలు పరకబాయి మాధవరావు, మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావుపాటిల్, ఎంపీటీసీ శివరాం, మండల కో ఆప్షన్‌సభ్యులు బషీర్, గ్రామ సర్పంచ్ శోబవతి, గ్రామ పార్టీ అధ్యక్షులు పరిగాబాయి, గ్రామ పెద్దలు తదితరులు ప్రజలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బహిరన్‌దిబ్బ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## బహిరన్‌దిబ్బలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**అల్లాదుర్గం, నవంబరు 7, ప్రభాతవార్త:** అందోల్ బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ నాయకులు మంగళవారం బహిరన్ దిబ్బ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అంజియాదవ్, ఎంపిటిసి దశరథ్, నక్క సూర్యకుమార్, అల్లాదుర్గం పట్టణ అధ్యక్షులు గద్దె చంద్రయ్య, నాయకులు కంచరి బ్రహ్మం, బసవరాజ్, రైతు సంఘం అధ్యక్షులు రమేష్, లతీఫ్, మాజీ సర్పంచ్‌లేకి రమేష్, గ్రామ కమిటి అధ్యక్షులు దుర్గయ్య, ఉప సర్పంచ్ నరసప్ప వార్డు సభ్యులు బసవరాజ్‌ల ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్‌కు మరో మారు అధికారం అప్పగిస్తే రాష్ట్ర అన్ని రంగాల్లో రాణిస్తుందని ఇంటింట ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ హయాంలోనే అల్లాదుర్గంకు ప్రభుత్వం జూనియర్ కళాశాల భవనం, సిఐ కార్యాలయం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయితీరాజ్, ఇంజనీరింగ్, నీటి పారుదల శాఖ, ఇంజనీరింగ్ సబ్ డివిజన్ మంజూరై నాలుగు మండలాలకు నేడు అల్లాదుర్గం కేంద్రంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చొరవతో సివిల్ జడ్జి కోర్టు మంజూరు అయిందన్నారు.

## గత హామీలు ఎందుకు అమలు చేయలేదో జగ్గారెడ్డి చెప్పాలి

**ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం**



మాట్లాడుతున్న పట్నం మాణిక్యం

**మున్సిపాలిటి నవంబరు 7,ప్రభాతవార్త:** మోసపూరిత హామీలతో గెలిచిన సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగ్గారెడ్డి, మరోసారి నియోజకవర్గం ప్రజలకు మోసం చేయడానికి వస్తున్నాడని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం అన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ఎంత వరకు అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ గెలిస్తే 40 వేల ప్లాటు, గల్లీకి ఒక ఎటిమ్ ఏర్పాటు, జీతం మొత్తం పెన్షన్‌దారులకు ఇస్తా వంటీ హామీలను ఇచ్చి, అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. కనీస అవసరాలు కూడ తీర్చలేని వ్యక్తి మనకు అవసరమా అని ప్రశ్నించారు. గ్రామాల్లో తిరగలేని పరిస్థితి నెలకొన్న జగ్గారెడ్డి, బిఆర్ఎస్‌కు పోటీయో కాదని పట్నం మాణిక్యం అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయ లక్ష్మి, సిసిడి మాజీ చైర్మెన్ విజేందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీహరి, ఆత్మకూర్ నాగాష్, పార్టీ పట్టణ కార్యాదర్శి నర్సింలు, నరహరిరెడ్డి, జలందర్‌రావు, శ్రీకాంత్, శేఖ్ రశీద్, మహ్మద్ లియాఖత్,యూనుస్‌బేగ్, సయ్యద్ అజీమ్ పాల్గొన్నారు.

## బండ్లగూడలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**రామచంద్రాపురం, నవంబరు 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బండలగూడలో మాజీ ఎంపిపి అధ్యఓఉలు యాదగిరి యాదవ్ బిఆర్ఎస్ శాసన సభ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి తరఫున మంగళవారం ఇంటంటి ప్రచారం నిర్వహించారు. గత 9 సంవత్సరాలలో మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కొనసాగిన అభివృద్ధిని చూసి మరో మారు మహిపాల్‌రెడ్డికి ఓట్లతో ఆశీర్వదించాలని వేడుకున్నారు. బిఆర్ఎస్ హయాంలో బండ్లగూడలో కొనసాగిని అభివృద్ధిపై అవగాహన కల్పించారు.

## బిజెపి ప్రచార రథాలు ప్రారంభం



ప్రచార రథాలను ప్రారంభిస్తున్న జైపాల్‌రెడ్డి, రామ్‌చందర్

**జహీరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** జహీరాబాద్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రాంచందర్ రాజనర్సింహ ఎన్నికల ప్రచార రథాలను మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు మొగిలిగుండ్ల జైపాల్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి రాంచందర్ రాజనర్సింహలు పార్టీ నాయకులు జైజై నినాదాలు చేస్తూ ఉండగా ప్రచారంభించారు. పట్టణంలోని భవాని మాత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎన్నికల ప్రచార రథాలను నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి రామ్‌చందర్ రాజనర్సింహ సతీమణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండ్లగూడలో భారత రాష్ట్రసమితి ఇంటింటి ప్రచారం

**పటాన్‌చెరు, నవంబర్ 7,ప్రభాతవార్త:** బండ్ల గూడలో గేమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మైపాల్‌రెడ్డి తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బండ్లగూడ గ్రామంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి గత తొమ్మిదేళ్లలో యాభై కోట్ల రుపాయల అభివృద్ధిని చేశారని, గతంలో ఈ ప్రాంతమంతా కాలుష్యమయమైన త్రాగు నీరు లేక ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడేవారని, పటాన్‌చెరు శాసనసభ్యులు మహిపాల్‌రెడ్డి ఎన్నికైన బండ్లగూడ ప్రజలకు ఇంటింటికి నల్లావోచ్చి త్రాగు నీరు అందిస్తున్నమన్నారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సహకారంతో బండ్లగూడ ప్రజలకు,మౌళిక సదుపాయాలు అభివృద్ధి జరిగిందని, నాణ్యమైన విద్యుత్తును వినియోగించుకుంటున్నారని యాదగిరి యాదవ్ అన్నారు. ప్రజలంతా నవంబర్ 30వ తేది న జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



మాట్లాడుతున్న మైనంపల్లి రోహిత్‌రావు

## బిఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

**కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు**

**నిజాంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మొద్దని ప్రజల పక్షం ఎల్లప్పుడూ కాంగ్రెస్ ఉంటుందని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన నిజాంపేట మండల పరిధిలోని జడ్‌చెరువు తండా, బచ్చరాజుపల్లి, శౌకత్‌పల్లి, తిప్పనగుల్ల, నార్లాపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మెదక్‌లో అభివృద్ధి చేసింది ఏమి లేదని, దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిపై పోటీ కాదని సిద్దిపేట మంత్రి హరీష్‌రావుపై పోటీ అన్నారు. 24 గంటల కరెంటు విషయంలో అబద్దపు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ కల్లిబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. 6 గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, సుప్రభాతరావు, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, రామచంద్రగౌడ్, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీనన, ద్రాతిక మారుతి, రామావత్ వినోద్, ఆకుల బాలయ్య, నరేందర్, ముత్యాల మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, గోపాల్, నరేష్, వైన్స్ వెంకటేష్‌గౌడ్, జాల శ్రీకాంత్, అజయ్, రాజు, కాకి రాజయ్య, కరుణాకర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్



మాజీ సర్పంచ్ యునూస్‌ఖాన్‌కు కండువా కప్పుతున్న డాక్టర్ చంద్రశేఖర్

**న్యాల్‌కల్, నవంబరు 7, ప్రభాతవార్త:** మాజీ సర్పంచ్ యునూస్‌ఖాన్ అనుచరులతో కలిసి మంగళవారం సొంత గూడైన కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో యునూస్‌ఖాన్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ గూటికి రాగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్మంలో సొసైటి చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, మాజీ సర్పంచ్ గిరీష్‌రావుజ్యోషి, నాయకులు నందు,రాజు, శ్రీనివాస్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తగిరి ఆశ్రమంలో ఢిల్లీ వసంత్ పూజలు

**ఝరాసంగం, నవంబరు 7, ప్రభాతవార్త:** మండల పరధిలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమాన్ని మంగళవారం భారతీయ జనతా పార్టీ నాయకులు, సామాజిక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్ దర్శించుకున్నారు. ఆశ్రమంలోని ఆలయాలను, జ్యోతిర్లింగాలను, పంచ వృక్షాలను దర్శించుకుని ఆశ్రమ పీఠాధితపులతో పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ మండలంలోని ఎల్గోయి గ్రామానికి చెందిన చాకలి దశరథ్ గతంలో చెరుకురైతుల సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారని ఆత్మహత్య చేసుకున్నారని, దశరత్ కలలకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని, అందుకు ఒకరోజు దశరత్ సమాది వద్ద జాగరణ, రాత్రికి నిద్రచేశామన్నారు. మంగళవారం ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతులకు కలుసుకుని ధర్మాన్ని కాపాల్సిన అవసరంపై చర్చించామన్నారు. జహీరాబాద్ ప్రాంతంలోని చక్కర కర్మాగారంకు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అందుకు పీఠాధిపతుల సూచనలు, సలహాలు తీసుకున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి నాయకులు కర్మాగారాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు విశ్వనాథ్ యాదవ్, ఢిల్లీ వసంత్ బృంధం సభ్యులు భూమన్ స్లీవెన్సన్, విష్ణువర్ధన్ ఉన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం

**చిన్నశంకరంపేట,నవంబర్ 7,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ హాయాంలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యం అని జిల్లా నాయకులు ఆవుల గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం గవ్వలపల్లిలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఉండి నాయకులే బయటకు వెళ్లారని, కార్యకర్తలు వెళ్లలేదని, ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారన్నారు. మెదక్ లోనే కాకుండా, రాష్ట్రంలో కూడ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి రాంచందర్,ఉపాధ్యక్షులు బందెల సాయిలు, ఎస్సీ సెల్ కడిగాల్ల మల్లేశం, బోయిని ప్రభాకర్,మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్బర్, మండల ప్రధాన కార్యదర్శి రమేష్,సంగాయపల్లి ఉప సర్పంచి కర్నె సాయిలు, మాజీ ఎంపిటీసీ క్రిష్ణాగౌడ్, గొల్ల యాదగిరి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌తో కాంగ్రెస్ అభ్యర్థి రాజిరెడ్డి అనుచరుల చర్చలు

**శివ్వంపేట, నవంబర్ 7.ప్రభాతవార్త:** నర్సాపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ముఖ్య అనుచరులు, శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతినవీన్‌గుప్త ఇంటికి మంగళవారం ఉదయం నర్సాపూర్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ముఖ్య అనుచరులు వెళ్లడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసినిరెడ్డి, చిలిపిచెడ్ జడ్పిటిసీ సభ్యులు శేషసాయిరెడ్డి , శివ్వంపేట మాజీ జడ్పిటిసి సభ్యురాలు కమలపూల్‌సింగ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి స్రవంతి నవీన్‌గుప్తతో చర్చలు జరుపడం జరిగింది. స్రవంతి నవీన్‌గుప్తలాంటి నేతలు కాంగ్రెస్ పార్టీకి అవసరం ఉందని అధికారంలోకి రాగానే తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తామని ఆహ్వానించడం జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ గద్దమీది అనితాకృష్ణాగౌడ్, కె.రవిందర్‌గౌడ్, బిచ్కుంద అంజయ్య,వారాల గణేశ్,ఆనందరావు,కమలయ్యగారి వెంకటేశ్, బిజిలిపురం సత్తయ్య, ఇసుగారి శ్రీనివాస్.వంజరి గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



స్రవంతినవీన్‌గుప్తతో చర్చలు జరుపుతున్న కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి

## గిరిజన తండాలు ప్రగతి వికాస కేంద్రాలు

**-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి**

**రామచంద్రాపురం, నవంబరు 7, ప్రభాతవార్త:** గిరిజన జీవితాల్లో వెలుగులు నింపేందుకే తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు దేవులపల్లి తండాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తండాకు చెందిన 100 మంది గిరిజనులు బిఆర్ఎస్‌లో చేరగా మహిపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి గిరిజనులను కారెక్కించుకున్నారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో గిరిజనులు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితసోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములుగౌడ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్‌యాదవ్, ఆయావార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జండా ఎగరేద్దాం-అభివృద్ధిని సాధించుకుందాం

**-చిల్వర ఎన్నికల ప్రచారంలో త్రిష రాజనర్సింహ**



చిల్వర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న త్రిష రాజనర్సింహ

**అల్లాదుర్గం, నవంబరు 7, ప్రభాతవార్త:** అందోల శాసనసభ స్థానంపై కాంగ్రెస్ జండాను ఎగరేసుకుని అభివృద్ధిని సాధించుకుందామని మాజీ ఉప ముఖ్యమంత్రి, అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ తనయ త్రిష రాజనర్సింహ పిలుపునిచ్చారు. మండలంలోని వెంకట్‌రావుపేట, చిల్వర్, పెల్లగడ్డ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలకు కాంగ్రెస్ పథకాలపై అవగాహన కల్పించారు. గత ఎన్నికల సందర్భంగా కేసిఆర్ చేసిన హామీలను నేటికిని నెరవేర్చలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే 6 గ్యారంటీ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, ఎంపిటిసి జెమినీ బాయ్, మండల నాయకులు డి సుభాష్‌రావు దేశ్‌పాండే, కొంక శ్రీశైలం, లరాం, నర్సారెడ్డి విశ్వేశ్వర్, చెన్నప్ప, శ్రీశైలం, కిరణ్, రాజాగౌడ్, సాయిబాబా, శ్రీనివాస్, సాదానందం, కర్రెల్లా బేతయ్య, కురుమ మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, మరక రాములు తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మకు ఎమ్మెల్యే పద్మమ్మ పూజలు



వనదుర్గమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట, నవంబరు 7, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదూర్గ భవాని మాత ఆలయంలో మంగళవారం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే స్థానానికి బిఆర్ఎస్ తరపున నామినేషన్ వేసేందుకు వెళ్లేముందు ఎమ్మెల్యే ఆలయానికి చేరుకుని ఆలయ అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా పూజలు నిర్వహించారు. నామినేషన్ వేసే ముందు ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించడం పద్మాదేవేందర్‌రెడ్డికి ఆనవాయితీగా వస్తోంది.ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్ ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుమ్మరి జగన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, ధర్మకర్తలు మనోహర్, మోహన్‌రావు, నాగ్సాన్‌పల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు శేఖర్, సాయిరెడ్డి, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల ఆత్మగౌరవ సభకు తరలిన బిజెపి నాయకులు



బిసిల ఆత్మగౌరవ సభకు తరలుతున్న బిజెపి నాయకులు

**సదాశివపేట, నవంబరు 7, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోది ముఖ్య అతిథిగా హాజరవుతున్న బిసిల ఆత్మగౌరవ సభకు బిజెపి రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు, దేశ్‌పాండేల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బిజెపికి అనుకూలంగా నినాదలు చేస్తూ తరలివెళ్లారు. అంతకు ముందు తొలిపూజలు అందుకునే గణేషగడ్డ వద్ద విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సభకు తరలివెళ్లారు. బిసిల ఆత్మగౌరవ సభకు నియోజకవర్గంలోని ఆయా మండాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

## మండలంలో చింత ప్రభాకర్ ఎన్నికల ప్రచారం

**కంది, నవంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని బేగంపేట, బేగంపేట తండా, చిద్రుప్ప, ఆరుట్ల, ఎర్దనూర్ తండా, ఎర్దనూర్ గ్రామాల్లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ పాల్గొని ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం మరో మారు అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై అవగాహన కల్పించారు. బిఆర్ఎస్ హయాంలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీ మరో మారు అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జడ్పీటిసి కొండల్‌రెడ్డి, ఎంపిపి సరళ, సొసైటీ చైర్మన్ దొడ్డ ప్రభాకర్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ కృష్ణగౌడ్, సంగారెడ్డి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఖాజా ఖాన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మధు సూదన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్